
కథ




**డి. రామచంద్రరాజు**

"అవును! నిజమే! అదీ ఆకాశరామన్న ఉత్తరమే! నేను నమ్మలేదు. ఎవడో పోకిరీ ఆ అమ్మాయి మీద మోజుపడి, ఒప్పుకోకపోతే కసికొద్దీ రాసుంటాడని భావించాను." నా ప్రశ్నకు సమాధానంగా సి.ఐ. చెప్పసాగాడు. అతడి మాటల్లో 'నిజాన్ని నిగ్గుతేల్చాను విను!' అనే విజయగర్వంతో తొంగిచూసింది.

'ఆమె ఆ పని చేసిందా సార్?' అన్నాడు గిరి ఆత్రుతకొద్దీ. సి.ఐ., గిరి వైపు తిరిగి 'చెప్తుతా గదా! తొందరెందుకు' అన్నట్లుగా పల్చగా నవ్వాడు.

'కన్నతల్లి ఆ పనిచేసిందంటే ఈ ప్రపంచంలో ఎవరూ నమ్మరు! నేను కూడా మొదట్లో నమ్మలేదు. కానీ అంతా విన్న తర్వాత నమ్మకతప్పలేదు.' సి.ఐ.జేబులు తడుముకున్నాడు. కానిస్టేబుల్‌ని పిల్చి సిగరెట్స్, కాఫీలు తెమ్మని పంపాడు. ఫోనొస్తే మాట్లాడుతున్నాడు సి.ఐ.

నిన్న గిరి వచ్చి "సి.ఐ. పిలుస్తున్నాడు, ఒకసారి వచ్చి మాట్లాడిపో" అంటే ఎందుకో అర్థంగాక బిక్కచచ్చిపోయాను. గిరికీ, నాకూ, చాలా ఏండ్ల నుండి పరిచయమే. అయినా పోలీసోళ్లతో నా అనుభవం, నన్ను భయపడేటట్లుగా చేసి వుంది. గిరి పోలీసు గాదు, రాజకీయవేత్త.

"మీ వాచ్‌మాన్ చనిపోయాడంట గదా!" నా పరిస్థితి గమనించి, సస్పెన్స్ విడదీస్తూ అడిగాడు గిరి.

అవునన్నట్లుగా తలూపాను.

"కాదు, నువ్వే చంపించి, సహజమరణంగా ప్రచారం చేసి 'ఓ హత్యను మాఫీ చేయించావనీ, నీకు, వాడి భార్యతో సంబంధం వుందనీ, ఎవరో ఆకాశరామన్న ఉత్తరం రాశారు."

గిరి మాటలకు నా తల తిరిగిపోయింది. పోలీసువాళ్లు లాక్కెళ్లి లాకప్‌లో వేసి హింసలు పెడితే...' ఆపై నేనేమీ ఆలోచించ లేకపోయాను. కనిపించని శత్రువు నన్ను చావు దెబ్బ తీశాడని గ్రహించాను.

"నువ్వేం భయపడాల్సిన పని లేదు. ఉన్నది ఉన్నట్లుగా చెప్పుదువుగాని రా!" గిరి ఎంతగా నాకు నచ్చచెప్పాలని చూసినా, నా భయం నాకుంది. "పోలీసు వాళ్లల్లో ఈ సి.ఐ. అంత నిదానస్తుడు, నిజాయితీపరుడిని నువ్వు చూసివుండవు. నాకు బాగా తెలిసివాడు పద!" అన్నాడు గిరి, నా ఆందోళన గమనించి. జరిగేది జరగక మానదు.

సి.ఐ. ఫోన్ పెట్టేసి కుర్చీలో సర్దుకుని కూర్చున్నాడు. కాఫీలు, సిగరెట్లు వచ్చాయి. కాఫీ తాగుతూ, సిగరెట్ వెలిగించి, తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

"ఆ! ఆ ఉత్తరంలో చెప్పిన ఇంటికి, నందలూరు నుండి ఒంటి మిట్టకు వస్తూ వస్తూ వెళ్లాను. నిజం తెలుసుకోవాలనే తలంపు నాలో లోపల వేధిస్తూ వుండింది. రోడ్డు పక్కన దోసెలు, వడలు అమ్ముతున్నారు ఓ ముసలి వాడు, ముసల్ది, విషయం అడిగాడు. అయ్యా, ఎవరో ఆడబిడ్డ. దిక్కులేనిది. చంటిబిడ్డతో వచ్చింది. ఓ పూట అన్నంపెట్టాను. ఇక్కడే వుండి పనిచేసుకుంటానంది. మాకు బిడ్డల్లేరు. సరేనన్నాను. అంతకుమించి నాకేమీ తెలియదు!" అంటూ ముసలోడు ఏడ్పుకు లంకించుకున్నాడు.

"ఆమె ఎక్కడుంది?" అని అడిగాను.

"అదిగో! ఆ మూలబడి, బిడ్డ పోయినప్పటి నుండి లేవనేలేదు" అంటూ లోపలికి దారి తీశాడు. పూరిపాకలో ఓ మూల ముడుచు కొని పడుకోనుంది. నేను డ్రెస్సులో రావడం జూసి చుట్టుపక్కల జనమంతా నా వెంట లోనికొచ్చారు, వింత చూద్దామని.

నేను నమ్మలేకపోయాను. ఎంత అందమైన యువతి? ఈ పూరి గుడిసెలో కెట్లా చేరిందో, ఏమో, అర్థం కాలేదు.

నా అలికిడి గమనించి 'కన్నీటి కొలను' అంచులు సవరించుకుని ఒదిగికూర్చున్నట్లుగా కూర్చుంది. ఓ ఐదు నిమిషాలు ఆలోచిస్తూ వుండిపోయాను. రాకుండా వుండాల్సిందేమో? అనే సందేహం. అయినా అంత దూరం వచ్చి, ఈ జనం ముందర ఏమీ మాట్లాడకుండా,

కథా నిలయం



విచారించకుండా వెనక్కు పోతే ఎలా? ఎటూ వచ్చాను గదా అని సమాధానపడి, "నీ బిడ్డను చంపావా?" అన్నాను మృదువుగానే. పిచ్చిదానిలా నా వైపు ఎగాదిగా చూసింది. బిడ్డ కోసం ఏడ్చి, ఏడ్చి, ఇక ఏడవలేక నిల్చిపోయిన జీవచ్ఛవంలాగా అనిపించింది నాకు. 'నేనక్కడికొచ్చి తప్పు చేశా నా!' ఆలోచించాను.

ఆమె పొగిలి పొగిలి ఏడుస్తూ తలను నేలకేసి కొట్టుకోసాగింది. రెండు చేతులతో కడుపును బాదుకోసాగింది. కన్నబిడ్డను పోగొట్టు కుని రోదిస్తున్న తల్లిని ఇంకా ఏడ్పించడం మానవత్వ మనిపిం చుకోదని బయటికి అడుగు వేశాను. నిజం చెప్పొద్దూ? నేనా క్షణంలో పోలీసుననే విషయం మరిచిపోయాను. హృదయవిదార కమైన ఆమె ఏడ్పు నన్ను విముఖుడ్ని చేసింది. బయలుదేరు తుంటే గుంపులో నుండి ఎవరో అన్నారు. సమీర్ మాటలు విని చంపి ఉంటుంది సార్!" అలాగే ఆగి "సమీర్ ఎవరు?" అడిగాను. ఎవరూ పలకలేదు. సరేనని కాసేపు ఆలోచించి ఆమెను స్టేషన్‌కు తీసుకొని వచ్చాను.'

అంతవరకూ చెప్పి సి.ఐ., గిరి ముఖంలోకి తొంగిచూశాడు. గిరి నమ్మలేనట్లుగా పల్చగా నవ్వాడు. 'అసలామె చంపి వుంటుందా?' అనే ఆలోచనలో పడ్డాను. నేను.

"రెండు రోజులు స్టేషన్‌లో వుంచి అన్ని రకాలుగా ప్రశ్నించాను." సి.ఐ. ఇంకో సిగరెట్ వెలిగించి పొగ వదులుతూ చెప్పాడు. "నేను చంపనే లేదు. జారిపడింది" అంటుంది తప్ప నిజం తేలలేదు. బావి పరిసరాలు గమనిస్తే పిల్ల జారిపడే అవకాశమే లేదు. చివరికి సమీర్‌ని స్టేషన్‌కు తెచ్చి విచారిస్తే, అసలు విషయం బయటపడింది." గిరీ, నేనూ, ముఖాలు చూసుకున్నాము ఆశ్చర్యపోతూ.

"ఆమె పేరు సుశీల..." సి.ఐ. తిరిగి మొదలుపెట్టి ఆమె జీవితంలో ఎట్లా నరకయాతన అనుభవించి కడకెట్లా మారి పోయిందో చెప్పాడు. "గుంతకల్లు దగ్గర ఓ కుగ్రామం. ఐదేండ్ల కిందట గుంతకల్లులో ఓ రైల్వే ఉద్యోగి కొడుకు శంకర్‌తో పెళ్లైంది. తండ్రికి సుశీల పెద్దపిల్ల కావడం వల్లనూ, గారాబంగా పెంచు కున్నందువల్లనూ కట్నం అప్పు చేసి బాగానే ఇచ్చాడు. ఆర్నెల్లు కాపురం హాయిగానే గడిచిపోయింది. ఈ ఆరు నెలలూ భార్య మోజులో పడి కుదురుగా వున్న, శంకర్ ఆ తర్వాత ముందున్న అలవాట్లను తిరిగి తెచ్చుకున్నాడు. అతడి అలవాట్లను జూచి సుశీల కుమిలిపోసాగింది. కొన్ని రోజులు అట్లే సర్దుకుపోయింది.

పులి మీద పుట్రలా ఆమె గర్భవతైంది. సంతోషిస్తారనుకున్న భర్త, అత్త, సాధింపులు మొదలు పెట్టారు. ఇరుగుపొరుగు వాళ్లను చూపి ఇంకొంత కట్నం కావాలన్నారు. ఏది ఎట్లయినా గాని మీ నాయన్నడిగి స్కూటరైనా తెప్పించమని శంకర్, సుశీల మీద చిందులేసేవాడు. పంటలన్నీ ఎండిపోయినాయి, వచ్చే సంవత్సరం తప్పక తీయిస్తానని సుశీల తండ్రి దీనంగా బంగ పడ్డాడు. ఎడమొఖం, పెడమొఖంగా రోజులు గడుస్తున్నాయి.

ఏడో నెల ఏడుస్తూనే సుశీల కాన్పుకు అమ్మగారింటి కెళ్లింది. పదో నెల పండంటి ఆడపిల్లను గని, భర్త కోసం ఎదురు జూసింది. శుభవార్త చెప్పినారు వెళ్లిన మనిషి పిడుగులాంటి వార్తతో తిరిగి వచ్చాడు. స్కూటరూ, ఆడబిడ్డ కానుకగా నాలుగు తులాల బంగారు గొలుసు తీసుకొని అత్తవారింటికి రావాల్సిందని భర్త, అత్త కండీషను పెట్టి పంపారు.

తండ్రి పరిస్థితి ఘోరంగా వుంది. ఆమె పెళ్లికి చేసిన అప్పులట్లే వున్నాయి. పెళ్లి చేయ్యాల్సిన మిగిలిన ఆడపిల్లలిద్దరూ

"ఆమె పేరు సుశీల..." సి.ఐ. తిరిగి మొదలుపెట్టి ఆమె జీవితంలో ఎట్లా నరకయాతన అనుభవించి కడకెట్లా మారి పోయిందో చెప్పాడు. "గుంతకల్లు దగ్గర ఓ కుగ్రామం. ఐదేండ్ల కిందట గుంతకల్లులో ఓ రైల్వే ఉద్యోగి కొడుకు శంకర్‌తో పెళ్లైంది. తండ్రికి సుశీల పెద్దపిల్ల కావడం వల్లనూ, గారాబంగా పెంచు కున్నందువల్లనూ కట్నం అప్పు చేసి బాగానే ఇచ్చాడు. ఆర్నెల్లు కాపురం హాయిగానే గడిచిపోయింది. ఈ ఆరు నెలలూ భార్య మోజులో పడి కుదురుగా వున్న, శంకర్ ఆ తర్వాత ముందున్న అలవాట్లను తిరిగి తెచ్చుకున్నాడు.

అతడి గుండెల్లో కుంపటిగా మండుతున్నారు. ఎటూ తోచని స్థితిలో సుశీల కొట్టుమిట్టాడుతూ వుంది. సంవత్సరం గడిచింది. దిగులు తో సుశీల చిక్కి శల్యమైంది.

ఏదో పనిమీద సుశీల మేనమామ గుంతకల్లుకు పోయి వచ్చి, చావు కబురు చల్లగా "నువ్వు కాపురాని కెళ్లకపోతే, రెండు నెలల్లో నీ మొగుడు యింకో పెళ్లి చేసుకోవడం ఖాయం" అని చెప్పాడు.

సుశీల జీవితాన్ని చక్కదిద్దాలని తండ్రి ఆరాటపడ్డాడు. అందిన చేతులు, కనిపించిన కాళ్లు పట్టుకొన్నా లాభం లేకపోయింది. అత్తగారింటికి అమ్మాయిని తీసుకువచ్చి, రెండు-మూడు నెలల్లో స్కూటర్, గొలుసుకు డబ్బు తీసుకువస్తానని అల్లుడి గడ్డం పట్టుకున్నాడు. అత్తగారికి అనేకదండాలు పెట్టాడు. "నిన్ను కన్న పాపానికి నన్ను క్షమించమ్మా! అత్తగారి ఆరళ్లకు, భర్తగారి బెదిరింపులకు భయపడి పుట్టినింటికి రాకమ్మా!" అని కూతురితో ఏడ్చి చెప్పుకున్నాడు.

ఆకలిగా వున్నప్పుడు, అయ్యో పాపం! అనుకున్నప్పుడు భర్త సుశీలను అక్కున చేర్చుకునేవాడు. అవకాశం వస్తే చాలు, అత్త సుశీల తల్లిదండ్రులను ఆడిపోసుకొని, కొడుకెక్కడ భార్యకు దాసు డైపోతాడోనని స్కూటర్, గొలుసుల విషయం కొడుక్కు జ్ఞాపకం చేస్తూ వుండేది. తల్లి మాటలకు లోబడినప్పుడు శంకర్, సుశీల మీద నిప్పులు చెరిగేవాడు. తన్నడం తంతుగా మారింది. తిట్టి కొట్టడం దినచర్యలో భాగమైంది. బానిసలాగా చూసేవాళ్లు. సుశీల మనసు ఓర్చుకోలేక, తిరగబడలేక వుడికివుడికి ఛిద్రమైపోయింది.

ఆ రోజు అమావాస్య. రాత్రికి రానని ఎక్కడికో వెళ్లిపోయాడు భర్త. రాత్రి డ్యూటీ వుందని వెళ్లాడు మామ. ఇంట్లో పనంతా చేసుకొని అలసటతో వచ్చి, కూతురి పక్కన చేరి 'తన కూతురే తన సంసారాన్ని చక్కదిద్దాలని, తండ్రికి బుద్ధి చెప్పదా' అని కలలు గంటూ కన్నంటింది సుశీల.

అర్ధరాత్రయింది. పిల్ల పక్క తడిపితే లేచి బట్ట మార్చసాగింది సుశీల. ఆ వేళప్పుడు బయటి వాకిలి తీసిన చప్పుడు. తూలుతూ ఇంట్లోకి వచ్చిన భర్త. కొడుకుతో అత్త గుసగుసలు వేటి కోసమో భర్త వెతుకులాట. సుశీల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. ఏ మూలో దాగివున్న అనుమానం నిజం కాబోతూవుందా? వెంటనే గుండె చిక్కబట్టుకొని, పిల్లను ఎత్తుకొని దొడ్డివాకిలి తీసుకొని బయట పడింది.

పరుగెత్తి అప్పుడే బయలుదేరబోతున్న రైలు ఎక్కేసింది. తప్పిపోయిన గండం తల్చుకొని కుమిలికుమిలి ఏడ్చింది. పుట్టింటికి పోయి తండ్రికి బరువు కాలేక బిడ్డను ఎత్తుకొని ఎక్కడకు పోవాలో తెలియక, మొగుడి చేతిలో చచ్చిపోయి

వున్నా బాగుండునే... అని తల్చుకొని ఏడ్చి ఏడ్చి, దిక్కు తెలియక రైల్లో నుంచి దూకేయబోతుంటే టి.సి. అడ్డుకుని నందలూరులో దించేశాడు.

స్టేషన్ దగ్గర చెట్టు కింద బిడ్డతోపాటు సొమ్మసిల్లి పడివున్న సుశీలను జూసి, ముసిలోడు, ముసిల్ది చేరదీశారు. టిఫిన్ అంగడిలో ఆ పనీ, ఈ పనీ చేసి, అక్కడే మకాం వేసింది. ముసలోడు, ముసల్ది, సుశీలను కన్నకూతురిలా చూసుకున్నారు. దిక్కూ దిశా లేని తమకు, ఆ దేవుడే సుశీలను పంపాడని సంతోషించారు. అమె కూతుర్ని తమ మనవరాలే అనుకొని పెంచ సాగారు. కుదుటపడ్డ సుశీల, మనసులోకి పిల్లగాలిలా వచ్చాడు సమీర్. కువైట్ పోయే ఆడవాళ్లకు, మగవాళ్లకు వీసాలు తెప్పించి పంపడంలో నేర్పు సాధించిన సమీర్‌కు, సుశీల మీద మక్కువ ఎక్కువైంది. వాడి చూపుల్లో సుశీల మనస్సు బందీ అయి పోయింది. అతడి జేబుల వైపు సుశీల కళ్లు ఆశగా చూడడం అలవాటు అయింది. బతికితే చాలనుకున్న దైన్యత నుండి బయట పడి, ఇంత నీడ దొరికేటప్పటికి, మనసులోని కోరికలు పెల్లుబికి నాయి.

"నిన్ను చూస్తూ వుంటే ఏదో బాధగా వుంది, ఇంత అందగత్తె పాచిపని చేయడం ఓర్చుకోలేకపోతున్నాను. నీ కోసం ఏమైనా చేయాలని వుంది" అన్నాడు ఓ రోజు టిఫిన్ తింటూ, సమీర్.

"నా కోసం నువ్వు ఏమి చేస్తావు?" అంది సుశీల, అతడి మాటల్లో అర్థం గ్రహించి, వాడి కళ్లలోకి చూస్తూ.


"నీ కోసం ఏమైనా చేస్తాను?" అన్నాడు సమీర్ సంతోషాన్ని తట్టుకోలేక.

'ప్రామిస్' అంది చేయి చాపుతూ.

'వలలో పడిందిరా చేప' అనుకొని సమీర్ వుక్కిరిబిక్కిరై, "డబుల్ ప్రామిస్' అన్నాడు చేతిలో చేయి వేసి నొక్కుతూ. నచ్చిన ఆడదాని కోసం మొగవాడు ఏమైనా చేస్తానంటాడు, అవునా గిరీ?" అన్నాడు సిఐ నవ్వుతూ.

"అంతే గదా మరి. ఆ కోరిక తీరినంతవరకూ కాళ్లయినా పట్టుకుంటాడు. తల్లిని పొడిచి రమ్మన్నా. 'సరేనంటాడు' అన్నాడు గిరి నవ్వుతూ.

నాకు నవ్వు రాలేదు. మానవస్వభావంలోని చిత్రమైన ఆశల వెనుక వుండే ఆరాటం అవగతమైంది. వాళ్లిద్దరి మాటలు వింటూ ఉండిపోయాను.



"అవును. ఆ విధంగా వాళ్లిద్దరూ బాసలు చేసుకున్నారు." సిఐ చెప్పడం తిరిగి మొదలుపెట్టాడు.

"నన్ను కువైట్ పంపు, చాలు అంది సుశీల. డబ్బు అడుగుతుందేమో అనుకున్న సమీర్, ఆమె కోర్కె విని నవ్వుకున్నాడు. అదెంత పని. నేను చేసే పని అదే గదా! అన్నాడు సమీర్. కువైట్‌కి పోయి లక్షలు సంపాదించి, మొగుడికి, అత్తకు బుద్ధిచెప్పాలని సుశీల ఊహల్లో మేడలు కట్టింది.

రెండు-మూడు నెలలు గడిచింది. సుశీల పోరు ఎక్కువైంది. ఎప్పుడెప్పుడు కువైట్‌కు పోయి బాగా డబ్బు సంపాదించుకొని రావాలనే సుశీల కోర్కె కొండంతగా పెరిగి, వాడిని తొందరపెట్ట సాగింది.

"సరే. నిన్ను కువైట్‌కు పంపుతా. మరి కూతుర్ని ఎక్కడ దాస్తావు?" అన్నాడు సమీర్, ఆమె పోరుపడలేక.

సుశీల గుండెలో గునపం గుచ్చుకున్నట్లయింది. కాసేపాగి ఆశ చంపుకోలేక "పిల్లను తీసుకుపోయేదానికి లేదా?" నిరాశగా అడిగింది.

"చిన్నపిల్లలుంటే ఇండ్లలోకి రానీయరు గదా మరి." అన్నాడు సమీర్ తాపీగా.

ఊహించని ఆ మాటతో షాకైంది సుశీల. తెప్పరిల్లి "మరి ముందే ఈ మాట ఎందుకు చెప్పలేదు?" నిలదీసింది.

'నాకేం తెలుసు? అప్పుడు ఆలోచించలేదు" అన్నాడు సమీర్. అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారుతున్నందుకు బెంబేలెత్తింది సుశీల. 'చంటిబిడ్డను ఏం చెయ్యాలి?' పరిపరివిధాల ఆలోచించింది. ఉగ వచ్చిన పిల్లలకు హాస్టళ్లున్నాయి, బంధువులెవరైనా చూస్తారు. ఇటువంటి అమ్మాయిని ఎక్కడ పెట్టాల? ఆలోచించి ఆలోచించి తల పగిలిపోయింది. ఏ దారీ కానరాలేదు. కువైట్, కువైట్, డబ్బు, డబ్బు, కసి, కసి, ప్రతీకారం! సుశీలకు మిగతా ఏమీ తోచలా. కువైట్ ముందు తల్లి, చెల్లి, బిడ్డ, బంధువు అంతా మరిచిపోయింది. తెల్లవారు జామున కాలకృత్యాలకని బయటికి వచ్చి, వూరిబయట పాడుబడిన నీళ్లబావి లోకి బిడ్డను విసిరేసి, 'జారిపోయిందని' కేకలు వేసి అందరినీ నమ్మించింది.

"ఓరి నీ యమ్మ!" గిరి పెద్దగా అరిచాడు. "కన్నబిడ్డను ఆ విధంగా చేసిందంటే అది మనిషి గాదు. నమ్మలేకపోతున్నాను. ఓరి దాని దుంప తెగా! తల్లి అనే పదానికే అది మాయనిమచ్చ. ఛీ! ఎంత రాక్షసముండ!" గిరి ఆ రాక్షసత్వాన్ని ఓర్చుకోలేక సుశీలను బూతులు తిట్టాడు.

గిరి ఎగిరిపడడం జూసి సి.ఐ. మౌనంగా నవ్వుకున్నాడు. ఆయన ఇటువంటివి చాలా చూసివున్న అనుభవం గదా. కాసేపు మౌనం తర్వాత విన్న వాస్తవాన్ని జీర్ణించుకొని, అడిగాడు గిరి "ఆ తర్వాత ఏమైంది?"

టేబుల్ మీద గ్లాసులో వున్న నీళ్లు తాగి తిరిగి మొదలు పెట్టాడు సి.ఐ. "అట్లే అందరూ ఆ విషయాన్ని బిడ్డ బావిలో జారి పడింది 'అయ్యోపాపం' అని నమ్మి గమ్మునుండిపోయారు. ఈ విషయం పేపర్లో కూడా వచ్చింది. కానీ పదిరోజుల తర్వాత అది అబద్ధమని ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది."

"ఆ ఆకాశరామన్న ఉత్తరం రాకపోయివుంటే ఆ నిజం అట్లే సమాధి అయిపోయివుండేది గదా సార్!" అన్నాడు గిరి.

"అవును నిజమే. రాసిందెవరో తెలుసా?" అన్నాడు సి.ఐ. పల్చగా నవ్వుతూ నేనూ, గిరీ, సి.ఐ. చెప్పే తరువాతి మాట కోసం ఎదురుచూశాము. సి.ఐ., గిరి ముఖంలోకి చూసి అతని ఆత్రుతకు నవ్వుకున్నాడు.

"ఎవడో దాని మీద కన్నేసి ఫెయిల్ అయినవాడుంటాడు." గిరి వూహించి అన్నాడు.

"కాదు, సమీర్" అన్నాడు సి.ఐ., గిరి ముఖకవళికలు గమనించి నవ్వుతూ.

"ఓరి నీ వాడేనా? అట్లెందుకు చేశాడు వాడు?"

బిడ్డ పోయిన క్షణం నుండి "దాని పోరు ఎక్కువైంది. "ఇక! నన్ను విమానమెక్కించు', అని వాడి వెంట పడింది. ఏదో పని గడుపుకోవాలని చెప్పాడు గానీ ఆమె కోసం అంత డబ్బు ఖర్చు పెడితే తిరిగి ఎట్లా వస్తుంది? వాడి పరిస్థితి అడికాడికుంది.

# ఆంధ్రభాషా కోవిదుడు కొండేపూడి



ఘండికోట బ్రహ్మాజీరావు గారు కొండేపూడి సుబ్బారావుగారి పరిచయంలో శ్రీకొండేపూడి సుబ్బారావుగారు విద్వత్కవులు. తందోబద్ధంగా ధారాశుద్ధితో వేలకొలది పద్యాలు వ్రాసిన కవిశేఖరులు. ఈపాటి ఆపాటి వారికి కొరుకుడు పడని తెలుగు పద్యం వారి చేతిలో కొట్టిన పిండి. వారి రచనలు గద్య పద్య గ్రంథాలు శత సంఖ్యకు చేరాయి. వివిధ ప్రక్రియలలో రచనలు చేశారు అన్నారు.

వారికి 93 సం॥ వయస్సు. ఇంత వయస్సులో కూడా శ్రీసుబ్బారావుగారు సాహిత్య కృషి చేస్తూనే ఉన్నారు. అది కూడా చాలా ఉత్సాహంతో సాగిస్తున్నారు. ఒకే చేతితో త్రైమాసిక పత్రిక ప్రసన్న భారతి కి సారథ్యం వహిస్తున్నారు. పదహారు సంవత్సరాల నుండి ప్రసన్న భారతి సాహిత్య సాంస్కృతిక పత్రిక వెలువడుచున్నది. సాహిత్యమున అన్ని ప్రక్రియలలోను ప్రముఖుల రచనలతో మంచి స్థాయినందుకొని నేటివరకు నిర్విరామంగా, సమయమున కందించుచున్నారు. అమెరికా, కెనడా వంటి విదేశముల యందున్న ఆంధ్రులు కూడా ఈ పత్రిక నాదరించి ప్రోత్సహించుచున్నారు.

ప్రాచీనాంధ్ర సాహిత్యము ప్రత్యేకించి పద్యకవిత యొక్క పరిరక్షణ, ప్రచారము, పరివ్యాప్తి లక్ష్యములుగా, అందలి విలువలు, ప్రాధాన్యము యువతరము వారికి తెలియజేయు ప్రయత్నమే ఈ ప్రసన్న భారతి యొక్క ముఖ్య ఉద్దేశ్యమని కొండేపూడి సుబ్బారావుగారు స్వయంగా రాశారు ఇందువ్యాసములు కూడా సాహిత్య విశేషముల నుండి సామాజిక సమస్యల వరకు అన్నిరకములు ప్రచురింపబడుచున్నవి. రతయితలు కూడా వివిధ వర్గములు, మతములకు చెందిన వారగుట ఒక విశేషము. రచనలు పద్యమైనను పత్రికలందే చాటున ఉండిపోకుండా, మొదటి నుడియు వచ్చినవి. కొన్ని పుస్తకరూపమున తెచ్చి పత్రిక లక్ష్యములకు మరికొంత వ్యాప్తిని సమకూర్చుటకు ప్రయత్నములు జరిగినవి. విలువగల ప్రామాణిక విషయములు గలవగుటచే అవి ప్రజాదరణ పొందుచున్నవి.

పత్రికను నిర్వహించటానికి పూర్వం కూడా వారు గద్యంలో శ్రీమత్ భగవద్గీతను నవలగా రచించారు. హనుమత్ ప్రబంధం వచనంలో మూడోభాగాన్ని రచించారు తమ పత్రికా సంపాదకత్వంలో ఉత్తమ వ్యాసాలు వ్రాసారు. అందుచేత వారికి తెలుగు వచన రచన నల్లేరు మీద బండి నడచినట్లే అంటుంది. దేవిభాగవతం సంక్షిప్తంగా పరమేశ్వరి అను గ్రంథం గాను, మహాభారత ధర్మశాస్త్రం అనే పేరుతో శాంతి, అను శాసనిక పర్వాలు వచనంలో బృహద్గ్రంథం వ్రాసారు. వీరి కథల్లోనూ, కథా కథనంలోనూ ఒక కొత్త శైలి, చిన్న చిన్న వాక్యాలతో అందంగా కనిపిస్తుంది. ప్రతి కథలోను మానవీయత తొణికిసలాడుతూ ఉంటుంది. సంభాషణలు సహజంగా ఉంటాయి.

---

వాడాలోచిస్తుండగానే ఈ సంగతి తెలిసిపోయి, వాడి భార్య కాళికావతారమెత్తి వాడిని నిలదీసింది. దిక్కు తెలియక, వాడు సుశీలను వదిలించుకోవాలని ఆకాశరామన్న ఉత్తరం రాశాడు" అన్నాడు సి.ఐ. కథ ముగిసిపోయిందని నిట్టూరుస్తూ.

వాళ్ళిద్దరి మాటలూ వింటున్న నేను, సి.ఐ. చేయి తిరిగిన రచయితలాగా కథ చెప్పే తీరుకు అబ్బురపడి అవాక్కై చూస్తున్నాను.

కథ అంతటితో ఆగిపోలేదు. ఆ తర్వాత మలుపు తిరిగింది. "ఈ కేసులో నిజానిజాలు నిగ్గుతేల్చి దాన్ని జైలుకు పంపావా? ఇంకా విచారణ జరుగుతూవుందా?" అనుమానంగా గిరి, సి.ఐ.ని అడిగాడు.

"ఏం? సుశీలను చూడాలని ఉందా?" అన్నాడు సి.ఐ. గిరి ఆతృతచూసి.

"ధూ! అట్లాంటిదాని మొఖం చూసినా పాపమే!" అన్నాడు గిరి ఆవేశపడిపోతూ.

సి.ఐ. బెల్ కొట్టి, కానిస్టేబుల్ వచ్చిన తర్వాత, "హోం గార్డ్ స్రవంతిని పిల్చు" అన్నాడు. అతడు వెళ్లిన తరువాత, "అయితే గిరీ ఒక్క మాట విను. ఆమె చేసిన నేరం వెనుక ఎంత మంది నేరస్తులున్నారో గమనించు. ఆమె హృదయం ఎంత భయంకరంగా గాయపడిందో ఆలోచించు. ఈ ప్రపంచంలో ఎవరూ పుట్టుకతో నేరస్తులు కాదు గదా!" అన్నాడు, వాకిలి వైపు చూస్తూ.

"మీరు లక్ష చెప్పండి సార్! అటువంటి దాన్ని ఉరి తీయాల. ఊరకే వదలకూడదు! మీరు మంచివాళ్లు కాబట్టి సానుభూతి చూపిస్తున్నారు" అన్నాడు గిరి, కసిగా, కోపంగా. అసలా సంఘటననే గిరి జీర్ణించుకోలేకపోయాడు.

"సరే. ఉరి తీశామే అనుకో, చేసిన పాపం పోతుందా?" అన్నాడు సి.ఐ. తాపీగా.

"నిజమే! కాకపోతే కోపం ఈ కథ వింటే ఎవరికైనా సరే, దాని మీద ఎంగిలి వుయ్యాలన్నంత కోపం రాదా?"

ఇంతలో కానిస్టేబుల్, స్రవంతిని వెంటబెట్టుకొని వచ్చాడు. ఆమె ఖాకీ డ్రస్‌లో వుంది. సి.ఐ. ఎదురుగా వచ్చి సెల్యూట్ చేసింది. "ఈమె పేరు స్రవంతి. కొన్ని రోజుల క్రిందట సు.. శీ.. ల!" అన్నాడు సి.ఐ.

గిరి, నేనూ, "ఇది నమ్మదగ్గ విషయమేనా?' అని ఆమెను చూస్తూ అట్లే ఉండిపోయాము.

(కడప జిల్లా నందలూరు గ్రామంలో జరిగిన యథార్థగాథకు కథారూపం)